# బాల్య వివాహాలు

పల్లవి : చిన్న పిల్లలకు పెళ్ళి చేయాలంటు
తొందర పడతారెందుకు పెద్దలు
ఏమి పాపం చేస్తిరి వారు చందమామ
ఏమి నేరం చేసినారని ఈ శిక్ష చందమామ ..ఏమి పాపం..
..చిన్న పిల్ల..

చరణం: వయసు రాని చిన్న పిల్లలు
తమ పనులే చేసుకోలేరు
ఇంటి పనులు భారమవుతవి
చాకిరీతో సగం చస్తరు ..ఏమిపాపం..
..చిన్న పిల్ల..

చరణం: ఆట పాట చదువు జ్ఞానం
అబ్బిన తర్వాత పెళ్ళంటారు
పెళ్ళికి పడితే పిల్లలు తొందర
జీవితం అవుతుంది చిందర వందర ..ఏమిపాపం..
..చిన్న పిల్ల..

చరణం: పద్దెనిమిది లోపు పెళ్ళి చేస్తే
చట్ట రీత్యా అది నేరం
మోయాలి పిల్లలు సంసార భారం
ఆరోగ్యమవుతుంది ఘోరాతి ఘోరం ..ఏమిపాపం.. ..చిన్న పిల్ల..

చరణం: పెద్దలందరూ కలసి కట్టుగా
తీసుకోవాలి గొప్ప నిర్ణయం
పంపాలి పిల్లల్ని అందర్నీ బడికి
పద్దెనిమిది వరకు ఆగాలి పెళ్ళికి
..ఆలోచించి అడుగెయ్యాలి చందమామ
..ఆడ పిల్ల బ్రతుకు బాగు చెయ్యాలి చందమామ ..ఆలోచించి..

( ఇది '**విజ్ఞానంతోనే వికసించు జగత్తు**' ........ పాటకు పేరడీ )

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com